www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 20 జూన్ 2023



ఆరోగ్యమిత్రలకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ఆరోగ్య మిత్రలుగా సేవలందించిన ఇద్దరిని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అభినందించారు. ఈ మేరకు సిఇఒ, వైఎస్ఆర్ హెల్త్ కేర్ ట్రస్ట్ నుంచి పంపిన రూ. 5000 చెక్కులు, ప్రశంసా పత్రాలను కలెక్టర్ సోమవారం తిక్కన ప్రాంగణంలో ఇద్దరికి కలెక్టర్ అందజేశారు. వైద్య అవసరాల కోసం వచ్చే పేద ప్రజలకు ఆరోగ్య మిత్రలు అందరూ మంచి సేవలు అందించి ప్రజల,ప్రభుత్వ మన్ననలు పొందాలన్నారు. నగదు ప్రోత్సాహం , ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో జిజిహెచ్‌లో ఆరోగ్యమిత్రగా పనిచేస్తున్న ఎ.దీప్తి, కావలి పట్టణం పరిధిలోని కందుకూరు ఆసుపత్రిలో ఆరోగ్యమిత్రగా పనిచేస్తున్న కె. శిరీష ఉన్నారు. ఆరోగ్య మిత్రలుగా వీరి పనితీరును పరిగణలోకి తీసుకుని సిఈఓ హెల్త్ కేర్ ట్రస్ట్ వారు వీరిద్దరిని సేవా మిత్రలుగా గుర్తించి, ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల చెక్కు, ప్రశంసా పత్రాన్ని పంపించారని, వాటిని కలెక్టర్ చేతుల మీదుగా వారిద్దరికి అందజేశారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య, ఉన్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు సరికాదు

సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు



విద్యుత్ శాఖ ఎఇకి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నగర కమిటీ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ సంస్కరణలను వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తూ ప్రజలపై అదనపు భారాలు మోపడం సరికాదని, తక్షణమే వివిధ రకాల విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన, ధర్నా చేపట్టారు. సోమవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లోని సిపిఎం కార్యాలయం నుంచి మినీబైపాస్ సబ్‌స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టారు. అక్కడ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో 11,13,14,15,16 డివిజన్లలోని విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏడాది చెల్లించిన విద్యుత్ బిల్లులపై అదనపు ఛార్జీలు విధించడం సరికాదన్నారు. పెంచిన ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు , సర్ ఛార్జీలు తగ్గించాలన్నారు. ప్రభుత్వం విద్యుత్ సరఫరాని ఒక బాధ్యతగా కాకుండా వ్యాపార సరుకుగా మార్చే విధానాన్ని అవలంభించడం సరికాద న్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మినీబైపాస్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు పి. సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు ఆర్. శ్రీనివాసులు కే. పద్మ, మూలం ప్రసాద్, ఎన్ వి సుబ్బమ్మ, కె.వి రమణారెడ్డి, శాఖా కార్యదర్శులు ఏ శ్రీని వాసులు రెడ్డి, టి నారాయణ, ప్రసాద్, శివకుమారి, సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో

ప్రజల, రైతులపై పెను భారాలు మోపే విధంగా వ్యవసాయ పంప్ సెట్‌లకు స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని, గృహ వినియోగదారులకు స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు బిగించడం మానుకోవాలని, ట్రూ అఫ్ చార్జీల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని సిపిఎం రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో దర్గామిట్ట సమీపంలోని విద్యుత్ భవన్ (ఎస్ఈ కార్యాలయం) ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు విద్యుత్ ఛార్జీల యూనిట్ ధరలు భారీగా పెంచిందని విమర్శించారు. ఫిక్స్ చార్జీల పేరుతో రూ.30లు, కస్టమర్ చార్జీల పేరుతో రూ.25లు, 2014 -2019 మధ్య కాలంలో విద్యుత్తు వినియోగించినందుకు ట్రూఆఫ్ చార్జీల పేరుతో రూ.105లు, 2021 ఇంధనం సర్దుబాటు చార్జీల పేరుతో రూ.60లు, ఇంధనం సర్దుబాటు చార్జీల పేరుతో రూ.175లు వసూలు చేయడం దారుణమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అదనపు చార్జీల వస్తువులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడుతూ. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలు పెంపుదల చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను గుర్తించి పెంచిన విద్యుత్తు ఛార్జీలు రద్దు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. అధనపు ఛార్జీలు రద్దు చేసే వరకూ సిపిఎం రూరల్ కమిటీ ప్రజల పక్షాన ఉండి పోరాడు తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండ ప్రసాద్, ఎమ్‌డి అబ్దుల్ అజీజ్, రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, మాలకొండయ్య, వీర్ల శ్రీనివాసులు ఉన్నారు.

సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

గ్రీన్ టిఎంఆర్ ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న కేరళ మంత్రి చెంచురాణి

పశుసంవర్ధక శాఖ సేవలు భేష్..!

కేరళ మంత్రి చెంచురాణి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పశుసంవర్ధక శాఖ రైతులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కేరళ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి జె చెంచురాణి పేర్కొన్నారు. సోమవారం ఆమె కేరళ రాష్ట్రానికి చెందిన మంత్రులు, అధికారుల బృందంతో కలిసి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలం, కోడూరు బీచ్ రోడ్డులో ఉన్న ప్రముఖ ఫర్టైల్ గ్రీన్ టిఎంఆర్ ఫ్యాక్టరీ (పశు దాణామత తయారీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా కేరళ మంత్రి చెంచురాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రైతులకు టిఎంఆర్ ద్వారా సమీకత పశు దాణామతం అందించడం అభినందనీయమన్నారు. రైతులకు పశు సంవర్ధక శాఖ అందిస్తున్న మెరుగైన సేవలను ఆమె ప్రశంశించారు. ఏపిలో పశువుల రైతులకు అందుతున్న సేవలను పరిశీలించి తమ పరాష్ట్రంలో వ్యవసాయ స్థితిగతులకు అనుగుణంగా పశు సంపదను ప్రోత్సహించేందుకు కషి చేస్తామని చెంచురాణి పేర్కొన్నారు. ఈ మేరకు ఇక్కడి పరిస్థితులపై అధ్యయనం చేసి నివేదికను తమ ప్రభుత్వానికి అందిస్తామని ఆమె చెప్పారు. తొలుత రైతులకు అందిస్తున్న పశు దాణా ఫ్యాక్టరీ పనితీరు, యంత్రాల వినియోగం, నాణ్యత, సబ్సిడీ అందిస్తున్న వైనం తదితర విషయాలను మంత్రి చెంచురాణి ఫ్యాక్టరీ యజమాని శివ అభిరామిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు పశు దాణామతం సబ్సిడీపై అందిస్తున్న వివరాలను గణాంకాలతో ఏపి పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ వెంకటరావు, జెడి మహేశ్వరుడు కేరళ మంత్రి బందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ హమీద్, ఆర్‌ఐ సునీల్ రెడ్డి, విఆర్ఓ శ్రీనివాసన్, పశుసంవర్ధక శాఖ డిడి సురేష్ బాబు, ఏడి డాక్టర్ బి. మురళీకష్ణ, కోడూరు పశువైద్యులు నరేష్, దువ్వూరు వెంకట్రామిరెడ్డి, శివకుమార్ రెడ్డి, ఫ్యాక్టరీ మార్కెటింగ్ కమిటీ మేనేజర్ బి. సుధీర్ కుమార్ ఉన్నారు.

చేనేతల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మిక సంఘం నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా చేనేతల భవిష్యత్తు దయనీ యమైందని మాజీ ఎంఎల్‌సి భూదాటి రాధాకృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాధాకృష్ణయ్య మాట్లాడుతూ చేనేత రంగంపై జిఎస్‌టి విధించడం వల్ల ఆ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయిం దన్నారు. రాష్ట్రంలోనూ చేనేతల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. నేటికి చేనేతల ఆకలి చావులు, ఆత్మహత్యలు చోటు చేసుకుం టున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల భవిష్యత్తును ప్రభుత్వాలు నాశనం చేస్తున్నా యన్నారు. అందుకు తాము నిరసన తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి చేనేతల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే తాము చేస్తున్న పోరాటం తీవ్ర రూపం దాల్చుతుందని హెచ్చరించారు. ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడు తూ గతంలో బ్రీటీష్ సామ్రాజ్య వాధులైనటు వంటి వారి వ్యాపారాలకు, పరిశ్రమలకు అడ్డుగా ఉన్నారన్న కారణంతో చేనేతల బొటన వేళ్లను నరికి వేసిన చరిత్ర ఉంటే నేటి పాలకులు స్వదేశీ అంటూ నినాదాలు ఒక పక్క చెబుతూ మరో ప్రక్క వారిని నిర్లక్ష్యంగా చూస్తు ప్రాణాలను తీసేస్తున్నారన్నారు. విమర్శించారు. నగరంలోని ఆఫ్కో స్థలాన్ని కార్పోరేట్ శక్తులకు గత కలెక్టర్ కేటాయించారని, ఆ స్థలం చేనేతలకు మాత్రమే కేటాయించాలని కోర్టును ఆశ్రయించామని, ప్రభుత్వం స్పందించి ఆ స్థలాన్ని చేనేతలకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు రామరాజు మాట్లాడుతూ. నగరం లోని ఆఫ్కో స్థలాన్ని చేనేతలకు కేటాయిం చాలన్నారు. చేనేత నేస్తం ప్రతి ఒక్కరికి వర్తింపచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. చేనేత సొసైటీకలకు ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు.వ్యవసాయ కార్మికుల తరువాత చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ ఎం. హరి నారాయ ణన్‌కు చేనేత సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. చేనేత సంఘం నాయకులు చైతన్య, పి.హరి,పముజుల అజయ్ కుమార్, పముజుల శుభకుమార్,డి కోటేశ్వరరావు, కన్నా, బ్రహ్మయ్య, కొంగర పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

నెల్లూరు :జిల్లాలో మనబడి నాడు-నేడు రెండో విడత పెండింగ్ పనులు ఈవారం చివరికల్లా పూర్తిచేయాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాల్ నుంచి ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ వెల్ఫేర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నాడు నేడు పనుల వారాంతపు ప్రగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ నాడు నేడు రెండో విడత ఎంపికైన పాఠశాలల్లో ప్రధానంగా మరుగుదొడ్లు, వంట గదులు, అదనపు తరగతి గదుల పెండింగ్ పనులు, మేజర్, మైనర్ రిపేర్లు, ఎలక్ట్రిఫికేషన్ పనులను ఈవారం చివరికల్లా పూర్తిచేయాలని, లేకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఎస్ఈలు రంగవర ప్రసాద్, అశోక్ కుమార్ ఉన్నారు.

ప్రజల బాధలు పోవాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి..

'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి -రాపూరు : ప్రజల బాధలు పోవాలంటే బాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరముందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పునరుద్ఘాటించారు.'యువగళం' పాదయాత్రలో భాగంగా రాపూరు మండలం, ఓబులాయపల్లి గ్రామస్తులను నారా లోకేష్ కలిశారు. గ్రామస్తులు తమ సమస్యలు చెప్పుకు న్నారు. కండలేరు జలాశయం కింద సుమారు 19 గ్రామాలు ముంపునకు గురయ్యా యన్నారు. 1985 నుంచి 1989 వరకు నష్టపరిహారం అందజేశారన్నారు. 1990-1993 సంవత్సరాల్లో ఇంటి నివేశన స్థలాలకు నష్టపరిహారం ఇచ్చారన్నారు. ముంపులో ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని జిఒ ఉందన్నారు. అయితే 10 కుటుంబాలకు కూడా ఉద్యోగాలు కల్పిం చలేదని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు కల్పించాలని గ్రామస్తులు కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టే సమయంలో నిర్వాసితులకు పున రావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. తాము అధికారంలోకి వచ్చాక కండలేరు జలాశయానికి భూములిచ్చిన రైతులను ఆదుకుంట ామన్నారు. వారికి స్వయం ఉపాధి రుణాలు అందజేసి ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. టిడిపి వెంకటగిరి నియోజవకర్గ ఇన్‌ఛార్జి కురుగొండ్ల రామకృష్ణ, స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి- కందుకూరు : లారీ క్లీనర్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. వరాల మేరకు కందుకూరులోని కేసరిగుంట కాలనీలో తన్నీరు కొండలరావు (42) లారికి క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. జూన్ 8వ తేదీన లారీ క్లీనర్‌గా వెళ్లాడు. కొండలరావు 18వ తేదీన శవమై కనిపించాడని కుటుంబ సభ్యులు ఆరోపి స్తున్నారు. తన్నీరు కొండలరావుని కొట్టి ఎవరో చంపి ఉంటారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న కందకూరు సిఐ వెంకట్రావు, ఎస్ఐ హనిఫ్ తన్నీరు కొండలరావు మృతదేహాన్ని పరిశీలించారు.

కాంట్రాక్టు ఉద్యోగుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కందుకూరు : వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇటీవల పర్మినెంట్ చేసే విధంగా కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డిని ఆ శాఖలోని ఉద్యోగులు కలిశారు. కందుకూరు నియోజ కవర్గం లోని వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ కలిసి ఎంఎల్ఎకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

'స్పందన'లో అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి -పొదలకూరు : ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వేదిక 'స్పందన' అని నూతన తహశీల్దారు వీర వసంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కలిసి ఆయన 'స్పందన' నిర్వహించారు. పలువురు నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయన వెంట డిటి గణేష్ బాబు, మండల సర్వేయర్ లాలి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సోమవారం పొదలకూరు తహశీల్దార్‌గా వీర వసంత్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను పలువురు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

తహశీల్దార్‌ను సత్కరిస్తున్న ఉద్యోగులు

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు :ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు హోంగార్డులకు చెక్కులను ఎస్‌పి డాక్టర్ కె. తిరుమలేశ్వర రెడ్డి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి(అడ్మిన్) హిమవతి, ఎఒ విజయ కుమార్, హోం గార్డ్స్ డిఎస్‌పి చంద్రమోహన్, బి సెక్షన్ సూపరింటెండెంట్ ఖతీజా బేగం, హెచ్ 1 జెఎ ఎస్‌వి అంజనీ కుమార్ ఉన్నారు.

సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలి

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రామీణ ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు జరిగేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. సోమవారం జెడ్‌పి సమావేశ మందిరంలో జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన గ్రామీణాభివద్ధి, వ్యవసాయం, విద్య, వైద్య , స్త్రీ సంక్షేమ విషయాలుపై స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాల వివరాలను వివరించడంతో పాటు

మాట్లాడుతున్న ఆనం అరుణమ్మ

ఆయా కార్యక్రమాల పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు, జెడ్‌పి ఛైర్‌పర్సన్‌కు ఆయా స్థాయీ సంఘాల్లో సభ్యులుగా వున్న జెడ్‌పిటిసి సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఉన్న పలు సమస్యలను స్థాయి సంఘాల సభ్యులు జడ్పి చైర్ పర్సన్ దష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాల వివరాలను సంబంధిత జడ్పిటిసిలకు ఇతర ప్రజా ప్రతినిధులకు విధిగా తెలియచేయాలని ఆమె, అధికారులను అరుణమ్మ ఆదేశించారు. ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయ లక్ష్మమ్మ, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చిరంజీవి, డ్వామా పి.డి. వెంకటరావు, హౌసింగ్ పీడీ నరసింహం, మత్స్య శాఖ జె.డి నాగేశ్వర రావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, పరిశ్రమల కేంద్రం డిడి షఫీ అహ్మద్, సెట్నల్ సీఈఓ పుల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, డి.సి.హెచ్.ఎస్ డా. రమేష్ నాథ్ , డిడి సోషల్ వెల్ఫేర్ అధికారి కె. రమేష్, ఐటిడిఏ పి.ఓ రాణి మందా, ఐసిడి.ఎస్. పిడి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్నకు చెబుదాం (స్పందన)కార్యక్రమంలో వస్తున్న ప్రజా సమస్యలకు తొలి ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ,డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీదార్ల సమస్యలను వింటూ ఇచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా పుష్కరించాలని, అందిన అర్జీలు సక్రమంగా పరిష్కరించి మరలా రీ ఓపెన్ కాకుండా సరైన పరిష్కారం అర్జీదారునికి చూపించాలన్నారు. జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ తరపున మాజీ ఎంఎల్‌సి రాధాకష్ణయ్య నేతన్న నేస్తం కింద మగ్గాలు ఉన్నవారికందరికి నేతన్న నేస్తం పథకం వర్తింపజేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుఅర్జీ అందజేయగా పరిశీలించి ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్తామన్నారు. కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసేందు రాగా అర్జీదారులు ఎక్కువగా ఉండటంతో కలెక్టర్ లేచి షరీఫ్ వద్దకు వచ్చి సమస్య గురించి అడిగి తెలుసుకొని అర్జీని అందుకున్నారు. డిఇఓ గంగాభవాని, డిపిఓ సుస్మిత, పి డి డి ఆర్ డి ఎ సాంబశివారెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాం జనేయులు, ఏ డి ల్యాండ్ సర్వే హనుమాన్ ప్రసాద్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, మెప్మా పిడి రవీంద్ర డిఎంహెచ్వో పెంచలయ్య, డి సి హెచ్ ఎస్ రమేష్ , పిడి హౌసింగ్ నాగరాజుసంక్షేమ శాఖ అధికారులు వెంకటయ్య ,రమేష్, నిర్మలాదేవి, పరిమళ, ఇరిగేషన్ ఉన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నిబద్ధతతో పరిష్కారాలు అందించాలని,

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

సమస్యలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఎస్. శర్మద సూచించారు. కార్యాలయంలోని ఏ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో ప్రజలనుంచి అర్జీలను కమిషనర్ స్వీకరించారు.

ఎస్‌పి కార్యాలయంలో..

నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరేన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి 107 బాదితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్), రూరల్ డిఎస్‌పి, దిశా డిఎస్‌పి పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి :సిఐటియు

ప్రజాశక్తి-కందుకూరు : ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఎస్ఎ గౌస్ డిమాండ్ కోరారు. కందుకూరు పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కందుకూరు పట్టణ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సబ్ కలెక్టర్, పోలీసు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ పట్టణంలో ఆటోలు పెట్టుకోవడం కోసం నాలుగు ప్రాంతాల్లో గతంలో అధికారులు అనుమతులు ఇచ్చారన్నారు. కోవూరు రోడ్డులో ఒక స్టాండ్, ఆర్టీసీ డిపో వద్ద ఒక స్టాండ్, గవర్నమెంట్ హాస్పటల్ వద్ద ఒక స్టాండ్, కోటారెడ్డి హాస్పిటల్ వద్ద ఒక స్టాండ్‌ను కార్మికులు ఏర్పాటు చేసుకున్నారన్నారు. యూనియన్‌లో ఉన్న ఆటో కార్మికులు కొన్ని నిబంధనలు పాటిస్తు న్నారన్నారు. పోలీసులు నిబంధనలు పాటిస్తూ సత్ప్రవర్తనతో ఆటోల తోలుకుంటూ జీవనం సాగిస్తు న్నారన్నారు. అదే సమయంలో ఆటో కార్మికులకు ఇబ్బందులు వస్తే ఐక్యంగా ఉంటూ పరిష్కరించు కుంటున్నారన్నారు. కందుకూరు పట్టణంలో మరో 14 ప్రాంతాల్లో ఆటో కార్మికులు స్టాండ్లు ఏర్పాటు చేసుకొని ఒక పద్ధతి ప్రకారం నడుపుకుంటూ ఉన్నారన్నారు. 2010 నుంచి ఇప్పటివరకు ఆటో కార్మికుల మధ్య ఎటువంటి ఘర్షణలు లేవన్నారు. ఇటీవల కొంత మంది స్వార్ధపరులు కావాలని ఆటో కార్మికుల మధ్య తగాదాలు సృష్టిస్తున్నారన్నారు. పోలీసు అధికారులకు అవాస్తవాలతో కూడిన సమాచారం ఇస్తూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. అధికారులకు ఆటో స్టాండ్లను పరిశీలించి కార్మికుల మధ్య తగాదాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కందుకూరు పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున్, ఏసు కమిటీ సభ్యులు ఎం మోహన్ రావు ,ఉప్పు వెంకటేశ్వర్లు, నారాయణ, బాజీ, వెంకటేశ్వర్లు ,టి రాము, టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

నెల్లూరు : గృహనిర్మాణంలో కేవలం గణాంకాలే కాకుండా ఆచరణలో అనుకున్న లక్ష్యం మేరకు క్షేత్ర స్థాయిలో పనులు జరగాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి యం పి డి ఓ లు, హౌసింగ్ ఎ ఇ లు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల తో జాయింట్ కలెక్టర్ కుర్మనాథ్ తో కలసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయుటకు సంబంధిత అధికారులందరూ అలసత్వం వీడి కషి చేయాలన్నారు. ప్రతి వారం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ఆదిగమించడానికి సచివాల యాల వారీగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల స్థాయిలో సమీక్ష నిర్వహించుకుని పనుల పురోగతి సాధించాలన్నారు.జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాద్ మాట్లాడుతూ గహ నిర్మాణాలలో ప్రతివారం 25 శాతానికి తప్పకుండా పురోగతి ఉండాలన్నారు. డి ఆర్ డి ఏ పిడి సాంబశివరెడ్డి, మెప్మా పిడి రవీంద్ర ఉన్నారు.

జెఇఇ ర్యాంకర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కదుకూరు : జెఇఇ ఫలితాలలో జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థి పొడపాటి వెంకట సాయి సాత్విక్‌ను ఎంఎల్ఎ మాను గుంట మహీధర్‌రెడ్డి అభినం దించారు. సాత్విక్ అల్ ఇండియా స్థాయిలో 14వ ర్యాంకు సాధించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి తన కార్యాలయంలో సాత్విక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎంఎల్ఎ చేతుల మీదుగా విద్యాసంస్థలు తరపున సాత్విక్‌కు రూ25000 నగదు బహుమతిని అందజేశారు. విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు , కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బాల భాస్కరరావు, బెజవాడ నరేంద్ర బాబు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని అత్తింటివారిపాలెం (నేకునాంపురం) గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన శ్రీ సాయిబాబా సేవా సమితి నిర్వాహకులు కంచర్ల నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులను చదివించాలని తల్లులకు సూచించారు. చదువు ద్వారానే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, అంగన్వాడి కార్యకర్త కె రాధ, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు. దాత నరసింహారావును అభినందించారు.

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని శాఖవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నందు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రథమ, ద్వితీయ, తతియ స్థానాలు సాధించిన విద్యార్థులు వై. శ్రీకాంత్, దినేష్, ప్రదీప్ లకు పతకాలు, సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు సి. చిన్నయ్య, వలేటివారిపాలెం సొసైటీ చైర్మన్ వడ్లమూడి రమేష్ బాబు, విధ్యాకమిటి చైర్మన్ డి చినమాల్యాద్రి ఉన్నారు.

నలదలపూరులో.. నలదలపూరు జడ్పీ హైస్కూలు నందు నవులూరి అక్షయ, కోటు గోపిక, ఏపూరి గోవర్ధన్ కు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందించారు. సర్పంచ్ దువ్వూరి కపమ్మ, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పచ్చవ మహేష్, మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు చేతులమీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవరావు అధ్యక్షత వహించారు.150 మంది విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ ఊర్మిళ మంచినీటి బాటిల్లను ఉచితంగా అందించారు. అత్తోట మాలకొండయ్య, అల్లం బ్రహ్మయ్య, కొల్లూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోకూరులో.. పోకూరు హై స్కూల్లో ఇన్‌ఛార్జి ప్రధానోపా ధ్యాయురాలు వి శ్యామల అధ్యక్షత వహించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బి బాలకష్ణ పాల్గొన్నారు. పెరుగు పద్మజ, పాలకీటి లక్ష్మీ రూప, ఎండ్లూరి అక్షయ్ కుమార్‌లు ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచారు. వారికీ సర్టిఫికేట్లు అందించారు.చుండి ఆదర్శ పాఠశాల నందు మాధురి నియోజకవర్గ, జిల్లా స్థాయిలోనూ ప్రథమ స్థానంలో నిలిచి వరుసగా రూ. 15 వేలు, రూ. 50 వేలు నగదు బహుమతి అందుకున్నారు.

డిగ్రీ పరీక్షలకు 670 మంది గైర్హాజరు

వెంకటాచలం : విఎస్‌యు పరిధిలోని అనుబంధ కళాశాలలో సోమవారం జరిగిన డిగ్రీ నాలుగో, ఆరో సెమిస్టర్ పరీక్షలలో మొత్తం 670 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వహణ అధికారి ప్రభాకర్ వెల్లడించారు. నాలుగో సెమిస్టర్ పరీక్షలో మొత్తం 7,181 మంది విద్యార్థులకు గానూ 6,574 మంది విద్యార్థులు హాజరయ్యారు. వేర్వేరు చోట్ల ఇద్దరు డీబార య్యారన్నారు. మధ్యాహ్నం జరిగిన ఆరో సెమిస్టరు పరీక్షలో మొత్తం 359 మంది విద్యార్థులకు గాను 324 మంది హాజరు కాగా 39 మంది గైహాజరయ్యారన్నారు. సాయంత్ర జరిగిన పరీక్షలో ఒకరు డీబార్ అయినట్లు తెలిపారు.

పాఠశాలలో సమస్య పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వర్షాలు నీరు చేరుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలపడంతో సోమవారం జెడిపి చైర్మన్ ఆనం అరుణమ్మ ఇంటికి వెళ్లి కలిసి వినతిపత్రం అందజేశామని, చైర్మన్ సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలో పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చిందని బోగోలు జెడిపిటిసి ఎం.కీర్తన పేర్కొన్నారు. కార్యక్రమంలో బోగోలు వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరయ్య, మండల అధ్యక్షులు మేకల సుజాత, మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీను, ఎంపీటీసీ మెంబర్ ఏకే సుందర్ రాజ్, నాయకులు గండూరి శ్రీనివాసులు, మాలకొండారెడ్డి, షమీవుల్లా తదితరులున్నారు.

అర్జీదారులకు భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : సోమవారం కావలి ఆర్డీఓ కార్యాలయానికి వచ్చిన అర్జీదారులకు మజ్జిగ, భోజన పొట్లాలు, మంచినీటి సీసాలను రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ శీనానాయక్ పంపిణీ చేశారు. మజ్జిగ, భోజనం, మంచినీటి సీసాలు సమకూర్చిన దాత, 'అమ్మ నాన్న' సేవా సంస్థ అధ్యక్షుడు మంగనగిరి వేణు గోపాల రావును ఆర్డీఓ అభినందించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యాయవాది, రెడ్‌క్రాస్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ పందిటి కామరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహణకు స్ఫూర్తినిచ్చిన ఆర్డీఓ శీనానాయక్‌ను అభినందించారు. రెడ్‌క్రాస్ సభ్యులు పల్లక్ లోకేశ్వర్‌రెడ్డి, మేనేజర్ బిపిన్ ప్రసాద్ పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్ నివాసులు ఎస్. విజయ, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో బుడంగుంట గిరిజన ప్రాంతంలోఉన్న పేదలందరికీ ఎగ్ బిర్యానీ, స్వీట్, అరటి పండ్లతో అన్న దానం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, నేదిదావ ఎస్. విజయ, షేక్ సమీర, షేక్. రేష్మ, నోటి.రమ్య, షేక్.షఫీ పాల్గొని అన్నదానం చేశారు.

హైస్కూల్లో ఎంఎల్ఎ పరిశీలన

ప్రజాశక్తి-సంగం : సంగం మండలం మర్రిపాడు జెడిపి హై స్కూల్ ను ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి, జెడిపి మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి సందర్శించారు. హై స్కూల్ లో మౌలిక సదుపాయాలను పరిశీలించి, తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ను పరిశీలించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. హైస్కూల్లో అదనపు తరగతి గదులు కావాలని గ్రామ సారథులు కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, సర్పంచ్ సురేష్ ఎంఎల్ఏకు వినతిపత్రం సమర్పించారు. వెంటనే డిఇఓతో ఫోన్‌లో మాట్లాడి హై స్కూల్‌కు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, నాయకులు రఘునాథ్ రెడ్డి, మెట్టుకూరు వాసుదేవ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

బీమాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన డాక్టర్ వైఎస్ఆర్ పశువుల బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఉదయగిరి పశువైద్య అధికారి డాక్టర్ శేఖర్ సూచించారు. సోమవారం స్థానిక పశువైద్య ఎడిఎ కార్యాలయం ఆవరణంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులతో పాటు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సొంత నిధులతో హాస్టల్ రోడ్డు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇందిర కాలనీలో ఉన్న ఎస్‌సి బాలుర హాస్టల్ కు పోవు రోడ్డు పూర్తిగా దెబ్బతిని మోకాళ్ల లోతులో వర్షపు నీరు నిలుస్తున్నాయని, జిల్లా అధికారులు, మండల అధికారులకు అర్జీలు సమర్పించినప్పటికీ... ఎటువంటి స్పందన లేదని విశ్వనాథరావుపేట వైసిపి నాయకులు గండూరి శ్రీనివాసులు దృష్టికి తీసుకొచ్చారు. తమ సొంత నిధులతో హాస్టల్‌కు వెళ్లే మార్గాన్ని మట్టితో నింపించారని బోగోలు అంబేద్కర్ సేవాదళ్ తరఫున బత్తుల రవిచంద్ర ధన్యవాదాలు తెలిపారు. వైసిపి నాయకులు గండూరి శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్యలు తమ దృష్టికి తీసుకొని వస్తే సమస్యలను తప్పనిసరిగా పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.

విద్యావిధానం నిర్ణయాలు మార్చుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : నూతన విద్యా విధానంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను మార్చుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కె.వి.కృష్ణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా లేవని ఇంటర్ బోర్డు చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ.గా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బి.వి.నవీన్, నాయకులు పాల్గొన్నారు.

ఎంఇఒగా శ్రీనివాసులు బాధ్యతలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి ఎంఇఒగా తోట. శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలం కరటంపాడు జెడిపి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తూ పదోన్నతిపై ఉదయగిరి ఎంఇఒగా నియమితులయ్యామన్నారు. ప్రస్తుత ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

యోగా శిక్షణ

ప్రజాశక్తి-కావలి : కావలి పాతూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్.సి.సి. కేడెట్లకు జూన్, 21న నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఎన్.సి.సి. అధికారి షేక్.మస్తాన్‌వలీ ఆధ్వర్యంలో యోగా గురువు గోపాల్ శిక్షణలో యోగ శిక్షణా తరగతులను 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్, ప్రధానోపాధ్యాయులు చిలకా మధుసూదన్ మాట్లాడారు.

మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కలిగిరి : స్థానిక ఏపి మోడల్ స్కూల్లో 10వ తరగతిలో బి.హాసిని 579/600 మార్కులతో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని, నియోజకవర్గ స్థాయిలో సీనియర్ ఎంపిసి విభాగంలో వి.సుస్మిత 974/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచి జగనన్న ఆణిముత్యాలు అవార్డును ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసులు తెలియజేశారు. వీరికి శనివారం కలెక్టర్ ఆఫీస్ లోని తిక్కనభవన్‌లో జరిగిన జగనన్న ఆణిముత్యాలు అనే కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా బి.హాసినికి రూ.30వేల నగదు చెక్కును, వి.సుస్మితకు రూ.15వేల నగదు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ హరినారాయణ, ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి, డిఇఒ గంగ భవాని, అధికారులు పాల్గొన్నారు.

మహాలక్ష్మమ్మ తిరునాళ్లకు హాజరైన కాకర్ల

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరిలోని పాతూరులో వెలిసి ఉన్న శ్రీ మహాలక్ష్మమ్మ తిరునాళ్లకు కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అంగవైకల్యంతో బాధపడుతున్న నిశంకర.శ్రీనును పరామర్శించి రూ. 5వేల అందించారు. కాకర్ల సురేష్, ఆలయ కమిటీ సభ్యులు బండారు ఎర్రకొండయ్య, కొండపల్లి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, నిశంకర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంఇఒకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలో నూతనంగా ఎంఇఒ2 గా బాధ్యతలు చేపట్టిన కె.చలపతిని ఎపిటిఎఫ్ నాయకులు కలిసి సోమవారం శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎంఇఒ1గా కొనసాగుతున్న ప్రస్తుత ఎంఇఒ నజీర్ భాషాను అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎ.సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జిల్లా సబ్ కమిటీ సభ్యులు మల్లికార్జున, చంద్రమోహన్ రెడ్డి, వెంగయ్య, మండల గౌరవ అధ్యక్షుడు శివరామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శివరాం, ఎపిటిఎఫ్ బాధ్యులు సురేష్, రాఘవరెడ్డి, రామకృష్ణారెడ్డి, అయ్యన్న, చల్లా. శివకుమార్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, దయాకర్, కృష్ణారెడ్డి, జయరాములు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఇంటర్వ్యూ నిర్వహించారు. కరటంపాడులో ఖాళీగా ఉన్న ఒక పోస్ట్‌కు ఎవరు దరఖాస్తు చేసుకోలేదని ఎంపిడిఒ తెలిపారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష బాధ్యతగా నిర్వహించాలని ట్రైనీ కలెక్టర్ సాదు కరుణకుమారి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ మందిరంలో సమావేశం నిర్వహించారు. జగనన్న సురక్ష అమలుపై ఎనిమిది సచివాలయాల సిబ్బంది వలంటీర్లకు అవగాహన కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ ఆర్ఐ ఖాసీం, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేయాలని తహశీల్దారు సిహెచ్ పద్మావతి కోరారు. ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దారు భరత్, ఏఓ బి.శైలజ, ఇరిగేషన్ ఏఈలు రోజ్‌మేరీ, శివకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ బాబు, ఎపిఎం శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని నిరసన

మాట్లాడుతున్న పి.శ్రీరాములు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ట్రూ అప్ ఛార్జీలు సర్వీస్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దోపిడీని ఆపాలని ఎపి రైతు సంఘం నాయకులు సోమవారం దామరమడుగు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగిన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీరాములు, మూలి. వెంగయ్య మాట్లాడుతూ సర్వీస్ రంగమైన విద్యుత్ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపార సంస్థగా ఎప్పటికే మార్చేశారని తెలిపారు. దానిని అదానీ, అంబానీలకు అప్పగించే దుకు కేంద్రం విద్యుత్ సవరణ బిల్లు 2023 ప్రవేశ పెట్టిందన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించడం గృహలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు టెండర్లు తమ అనుచరులకు దేశంలోనే లేని విధంగా అత్యధిక మొత్తానికీ అప్పజెప్పారు. ట్రూ అప్ ఛార్జీలు మోత వేశారు. కావున ప్రజలపై భారాలు మోపుతున్న జగన్‌మోహన్ రెడ్డి విధానానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. జిల్లా నాయకులు గండవరపు. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆక్వా రంగానికి ఇస్తున్న రాయితీలకు రాష్ట్రం మంగళం పాడిందని తెలిపారు. అందువల్ల రైతులు తీవ్రంగా నష్ట పోయారనీ ఇప్పటికైనా ఆక్వా రైతులను ఆదుకొనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బి.రఘురామయ్య, జి.ప్రవీణ్, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, దామరమడుగు రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సోమవారం కోవూరు బజార్‌సెంటర్‌లో సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు ఛార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ఫిక్సిడ్ ఛార్జీలు కస్టమర్ ఛార్జీలు అదేవిధంగా 2014 నుండి 2019 వరకు ట్రూ అప్ ఛార్జీలు పేరుతో రూ.2900కోట్లు వచ్చిందని 36 నెలలో రూ.2900 కోట్లు బిల్లులు కట్టించుకుని మళ్లీ ఇప్పుడు 2021-2022 సంవత్సరానికి లోటు అని మరో రూ.3083 కోట్లు కలిపి కలిపి మొత్తం రూ.5983 కోట్లు అదనంగా వసూలు చేయడానికి ఆదేశాలు ఇచ్చారన్నారు. బిజెపి ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టాన్ని చమలు చేస్తుంటే ముందుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ సంస్కరణను రాష్ట్రంలో అమలు చేయడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. అదేవిధంగా స్మార్ట్ మీటర్లు ఇళ్లకు పెడితే నెలకు ఒక మీటరుకు రూ.120 చొప్పున పదేళ్లకు వసూలు చేస్తారని తెలిపారు. అదేవిధంగా సర్వీస్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు వేసి ప్రజలపై భారాలు మోపన ఉన్నారని తెలియజేశారు. దీని విరమించుకోకపోతే భవిష్యత్తులో వామపక్ష పార్టీలన్నీ కలిసి మరో విద్యుత్ పోరాటానికి సిద్ధపడాల్సి ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ప్రజల సమస్యలను గుర్తించి విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. కార్యక్రమంలో బాబు, సురేష్, సురేంద్ర, ఖాదర్‌బాషా, బుజ్జియ్య, కాలేషా, శివ, ఛాన్‌బాషా, గోవర్ధన్, సుబ్రమణ్యం, విజయకుమార్, వెంకటేశ్వర్లు, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీతోనే దేశాభివృద్ధి

ఉదయగిరిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

భారతదేశ అభివృద్ధి రాహుల్ గాంధీతోనే సాధ్యమని కాంగ్రెస్ పిసిసి సభ్యులు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుద్దుకూరి రమేష్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మీడియా పాయింట్ ఆవరణంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోయే వ్యక్తి ఒక్క రాహుల్ గాంధీ అని ధీమా వ్యక్తం చేశారు. భారతదేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని జోస్యం చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని అందుకు నిదర్శనం కర్ణాటక ఫలితాలేనని తెలిపారు. ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు లక్షలు రైతు రుణమాఫీ, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీలు ఇచ్చిందన్నారు. కన్యాకుమారి నుంచి జమ్మూ కాశ్మీర్ వరకు ఆయన జోడో పాదయాత్ర చేసి దేశ ప్రజల సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా రైతులకు రుణమాఫీ మహిళలకు ఉచిత ప్రయాణం వంటగ్యాస్ సిలిండర్ రూ.500కు ఇవ్వడంపై రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని తెలిపారు. అనంతరం రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కాంక్షించారు. రాహుల్‌గాంధీ దేశ ప్రధాని అంటూ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిపి సత్తెనపల్లి బాలయ్య, సీతారామపురం మండల అధ్యక్షులు కానాల హజరత్, బకీరి హజరత్తయ్య యువ నాయకులు ప్రశాంత్, రాజా, తదితరులున్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం కావలి నియోజకవర్గంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కావలి పట్టణ ఇన్‌ఛార్జి చింతాల వెంకట్రావు, లేళ్లపల్లి సురేష్‌బాబు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, శివకుమార్ మధు, చార్లెస్, వెంకటేశ్వర్లు, వెంకటేష్, ఆంథోని, రాజ్ తదితరులున్నారు.

విద్యా కానుక కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంతో పెద్దపీట వేస్తుందన్నారు. అలాగే ఇక్కడ భవిత కేంద్రం కూడా ఉందని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం భవిత కేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. అందుకు ఓ ప్రత్యేక ఉపాధ్యాయుని నియమించడం కూడా జరిగిందన్నారు. అందుకని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు కూడా వారి చదువులను కొనసాగించవచ్చన్నారు. ఇప్పటికే చాలామంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం మంచి మార్కులు వచ్చాయని, ఇంక బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. వారందరికీ కేంద్ర ప్రభుత్వం నుండి స్కాలర్‌షిప్ కూడా అందిస్తున్నామని, బడిపిల్లలు పాఠశాలల్లో చేరాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వ్యాఖ్యలపై టిడిపి ఖండన

ప్రజాశక్తి-మర్రిపాడు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రపై ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను మండల టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడుతిప్పి కొట్టారు. సోమవారం ఆయన తన నివాసంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర జిల్లాలోకి ప్రవేశించగా టిడిపి నాయకులు కార్యకర్తలు అఖండ స్వాగతం పలికారన్నారు. యువగళం పాదయాత్ర మారుమూల అటవీ ప్రాంతం, సరిహద్దు ప్రాంతాలలో కొనసాగిందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అనడం భావ్యం కాదని అక్కడ ప్రజలు నివసించడం లేదా, అక్కడ ఉండే వారు ప్రజలు కాదా అని ప్రశ్నించారు. ఎంఎల్ఎలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని విమర్శించడం మంచిది కాదన్నారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గాలిబోయిన లక్ష్మీ నరసయ్య, యలగాల వెంకటేశ్వర్లు, కర్రెవుల శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షుడు సురేష్, ఆరికట్ల పుల్లయ్య, మాడుపూరు చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అవగాహనా రాహిత్యంతో నారా లోకేష్ యువగళం పాదయాత్రపై ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి సీనియర్ నాయకులు కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని త్రికోటేశ్వర కళ్యాణ మండపంలో టిడిపి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రరెడ్డి, సుంకర పెంచలయ్య చౌదరి, అప్పారావుపాలెం సర్పంచ్ సోమా కుమారి, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా, కేత విజయభాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గౌరీ షబ్బీర్, టిడిపి నాయకులున్నారు.

ఆత్మకూరుకు ఐకాన్‌గా మున్సిపల్ బస్టాండ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆశించిన మేరకు ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలో ప్రజలందరికి ఉపయోగపడే విధంగా మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం సాగిందని, మున్సిపాలిటికి ఓ ఐకాన్‌గా నిలుస్తుందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎంజిఆర్ ఫౌండేషన్ నిధులతో పూర్తి చేసిన మున్సిపల్ బస్టాండ్ నిర్మాణాన్ని ఆయన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 23న ప్రారంభించనున్న మున్సిపల్ బస్టాండ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించి నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ 23న ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్ ప్రారంభించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని, దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి తలపెట్టి వారి అకాల మరణంతో ప్రతిపాదనలతో నిలిచిపోయిన ఈ బస్టాండ్ నిర్మాణం రూ.3.49 కోట్లు కాగా చుట్టూ డ్రెయినేజీ, బాత్‌రూములు, ఇతర ఏర్పాట్లకు రూ.80లక్షలు నిర్మించినట్లు తెలిపారు. మొత్తం రూ.4.50 కోట్లతో ఈ నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఆత్మకూరు ప్రజల సౌకర్యార్థం ఈ బస్టాండ్ నిర్మాణం పూర్తిగా ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్మాణం జరిగినట్లు, 8 బస్‌బేలు, 31 షాపులతో నిర్మాణం పూర్తి చేశామని, అందరికి ఉపయోగకరంగా ఉండడమే కాక అభివృద్ధికి ఇక్కడి నుండి ప్రారంభోత్సవం జరుగునున్నట్లు వివరించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ 60 వేల జనాభాకు అణువుగా రూపురేఖలు మార్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, డి.ఎస్.పి. కోటారెడ్డి, వైసిపి నాయకులు ముజ్జు, రహీం, చేజర్ల, మర్రిపాడు నాయకులు ఉన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో వసతులు కరువు

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతులు కల్పించక పోవడం, హాస్టళ్లంను పునర్‌నిర్మించకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ హాస్టళ్లను నిర్మించేందుకు కొన్ని మరమ్మతులు చేసేందుకు కొన్ని కొత్త హాస్టల్లో నిర్మించేందుకు రూ.1000 కోట్ల రూపాయలతో నాడు-నేడు కార్యక్రమం నిర్వహించాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు దాని ఊసేలేదని తెలియజేశారు. ఎన్నికలు కూడా ఆరు నెలల సమయానికి వచ్చినప్పటికీ ఒక్క సాంఘిక సంక్షేమ గిరిజన హాస్టల్లను పునర్‌నిర్మించలేదని తెలియజేశారు. వారికి వచ్చే డైట్ ఛార్జీలు కూడా 2018 నుంచి ఇప్పటి వరకుపెంచలేదని వారికి ఇచ్చే కొబ్బరి నూనె, సబ్బుల డబ్బులు కూడా తల్లులు అకౌంట్లో పడలేదని తెలియజేశారు. ప్రత్యక్షంగా విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన ప్రభుత్వాలు పట్టించు కోలేదని తెలిపారు. జరుగుమల్లి విజయరత్నం, శివయ్య, పోలయ్య, లక్ష్మినర్సు, జెడ్డా వాసు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-జలదంకి : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేష్ అన్నారు. మండలంలోని వేములపాడులో సోమవారం జరిగిన సంజీవిని ఆరోగ్య రథం వైద్య శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య నిర్మూలన జరిగితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలన జరగాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు హయాంలోనే యువతకు ప్రాధాన్యత దక్కిందన్నారు. అనేక రంగాలలో యువత ఉపాధి అవకాశాలను పొందారన్నారు. తదనంతరం ఈ రాష్ట్రంలో జరిగిన రాజకీయ పరిణామాల వల్ల రాష్ట్రం అభివృద్ధి తీవ్రంగా కుంటుపడిందని ఆవేదన వెలిబుచ్చారు. ఉదయగిరి నియోజకవర్గంలో అభ్యర్థి ఎవరైనాప్పటికీ టిడిపి గెలుపునకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన 140 మంది వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కంటిచూపు సమస్యతో బాధపడుతున్న మరో 112 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆయనవెంట టిడిపి నాయకులు తలపనేని మధుసూదన్ రావు, మధుసూదన్ రెడ్డి ,వేలమూరి మహేశ్వరరెడ్డి, పున్నం రోసిరెడ్డి, గుణపాటి వెంకటేశ్వర్ల రెడ్డి, మావిళ్లపల్లి మదన్, పరిమి శ్రీహరి నాయుడు, లింగంగుంట వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

చంద్రబాబు నాయుడుని కలిసిన మాలేపాటి

ప్రజాశక్తి-కావలి

మంగళగిరిలోని టిడిపి కార్యాలయం వద్ద జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా టిడిపి తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడి శ్రీహర్ష గురించి చంద్రబాబుకు వివరించారు. వైసిపి నాయకుల అమానుష చర్యల వల్ల సర్వస్వం కోల్పోయిన హర్ష పరిస్థితులను తెలియజేసి, వినతి పత్రాన్ని అందించి, పార్టీ సభ్యులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. స్పందించిన చంద్రబాబు నాయుడు తగు చర్యలు తీసుకుంటానని సుబ్బానాయుడుకి హామీ ఇచ్చారు.

నగదు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిలకపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతిలో మండలస్థాయి మొదటి మూడు ర్యాంకులు సాధించిన వారికి రూ 11వేలు, 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి తరగతిలో చదువుతున్న విద్యార్థులకు ప్రథమ స్థానం వచ్చిన వారికి రూ.2వేలు, ద్వితీయ స్థానంరూ 1000, తృతీయ స్థానం సాధించిన వారికి రూ.500 చొప్పున రూ.19వేల నగదును విద్యార్థులకు సర్పంచ్ సిద్ధంరెడ్డి రమాదేవి, మండల జెసిఎస్ కన్వీనర్ మోహన్ రెడ్డి, దుద్దుగుంట రవికుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నాటా వైస్‌ప్రెసిడెంట్ కె.వి.రమణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బొర్రా విష్ణువర్ధన్ రెడ్డి, బొర్రా గిరిరెడ్డి, అన్వర్, రియాజ్, సింగంరెడ్డి, కిరణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశం జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

23వ తేదీ శుక్రవారం విజయవాడలో జరిగే విద్యుత్ మీటర్స్ రీడర్స్ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని బత్తుల రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామని హామీనిచ్చి ఇప్పుడు తమను పట్టించుకోవడం లేదని తెలిపారు. 23న జరిగే సమావేశానికి జిల్లాలోని మీటర్ రీడర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య, మద్దెల ప్రసాద్, నాగేంద్ర, రామతుల్లా, కిరణ్, మీటర్ రీడర్స్, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి పలు పార్టీల నాయకులు పరామర్శ

వైసిపి మహిళా నాయకులు పరామర్శ

ప్రజాశక్తి - కావలి

వైసిపి నాయకులు దర్శిగుంట మహేంద్ర దాడికి గురై, పోలీసులు రిపోర్టు తీసుకోకపోతే, ఆదివారం రాత్రి పోలీసు స్టేషన్ ముందు పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడి, స్థానిక ప్రయివేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కరకమిట్ల పార్వతిని సోమవారం హాస్పిటల్లో వైసిపికి చెందిన మహిళా నాయకుల బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా మహిళా నాయకులు పొనుగోటి అనూరాధ, నెల్లూరు శీతారావమ్మ, కుందుర్తి సునీతలు మీడియాతో మాట్లాడారు. మహిళకు అన్యాయం జరిగిందని తెలిసి తాము బాధితురాలిని పరామర్శించామన్నారు. దర్శిగుంట మహేంద్ర దగ్గర తాను తీసుకున్న అప్పును చెల్లించినా కూడా ఇంకా చెల్లించాలని, తనపై దాడి చేసి కొట్టారని, తాను న్యాయం కోసం కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వద్దకు పోతే ఆయన అందుబాటు కాలేదని తెలిపిందన్నారు. పోలీసు రిపోర్టు ఇవ్వ బోతే సి.ఐ. పట్టించుకోకపోతే తాను ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు వాపోయిందని తెలిపారు. ఎంఎల్ఎ ఆదేశానుశారం తాము మహిళను విచారించామన్నారు. బాధితురాలికి వైసిపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. టిడిపి నాయకుడు మాలేపాటి సుబ్బానాయుడు, తెలుగు మహిళ శ్రీదేవి చౌదరిలు ఎంఎల్ఎ మీద అభాండాలు వేస్తే చూస్తూ ఊరుకోబోమని వారు హెచ్చరించారు. వైసిపి మహిళా నాయకురాళ్లు నాగేశ్వరమ్మ, వేమిరెడ్డి ప్రసూన, పల్లా తులసి, కలవకూరి ధనమ్మ, పర్వీన్‌జాని, తదితరులు పాల్గొన్నారు.

మహిళపై వైసిపినేత దాడి అమానుషం: టిడిపి

ప్రజాశక్తి-కావలి : మహిళపై వైసిపి నేత దాడి చేయడం అమానుషమని టిడిపి నేతలు పేర్కొన్నారు. వైసిపి నేత దాడి చేశాడంటూ బాధితురాలు పార్వతి పోలీసు స్టేషన్ ఎదుటే పురుగుల మందు (విషం) తాగి, ఆందోళనకర పరిస్థితుల్లో కావలి లోని ఆనంద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం సోమవారం కావలి పట్టణ పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో మహిళలు అందరూ కలిసి ఆస్పత్రికి చేరుకున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తనకు "మేమంతా ఉన్నాం!" అంటూ ధైర్యం చెప్పారు. పార్వతి బాధను విని తెలుసుకున్న పార్టీ శ్రేణులు వెంటనే హుటాహుటిన 1వ పట్టణ పోలీస్ స్టేషన్,కు బయల్దేరి వెళ్లి సిఐ శ్రీనివాస్‌తో ఆమెకు న్యాయం జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, పార్లమెంట్ లీగల్ సెల్ విభాగం అధ్యక్షురాలు గొట్టిపాటి మనోరమ, నియోజ కవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మహిళా నేతలు గొళ్ల అమర జ్యోతి, పసుపులేటి పద్మ, కొల్లూరు అశ్విని, కట్టమూరు శ్రీదేవి, ఈశ్వరమ్మ, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు చవల రామకృష్ణ, కొండ వెంకట్రావు, ఇనగంటి అనిల్ బాబు, పిలిమిట్ల సుబ్రహ్మణ్యం, మోడేగుంట శ్రీనివాసులు, పుట్ట నరసింహ, మనోహర్, కె.వెంకట నారాయణ,వేణు తదితరులు పాల్గొన్నారు.

పార్వతికి జనసేన పరామర్శ

ప్రజాశక్తి-కావలి : కావలిలో వైసిపి నాయకుడు దాడికి గురైన బాధితరాలు పార్వతిని సోమవారం జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, నాయకులతో కలిసి ఆనంద్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ "తాను కర్రా నాగలక్ష్మి అనే మహిళ వద్ద అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేసినా, ఇంకా రావలసి ఉంది" అని అధికవడ్డీ 20శాతం వరకు వేసి వైసిపి నాయకుడు దర్శిగుంట మహేంద్ర అనే వ్యక్తి మరో ముగ్గురు మగవాళ్లు, ముగ్గురు ఆడవాళ్లు వచ్చి విచక్షణా రహితంగా కొట్టారని ఎంతో రోదనతో చెప్పింది. పోలీస్ స్టేషన్‌కి వెళ్లి కంప్లైంట్ చేస్తే ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసుకోలేదని, అందుకే తనకు న్యాయము జరగలేదని ఆత్మహత్యాయత్నం చేశానని బాధితురాలు పార్వతి రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. అళహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరుపున జరిగిన అన్యాయాన్ని డిఎస్‌పి వద్దకు తీసుకొని వెళతామని తెలిపారు. సమ్మను వెంకట సుబ్బయ్య, రిషికేష్, మస్తాన్, ఆలా శ్రీనాథ్, సుధీర్, పవన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. No. 270 / 2019, I.A. No. 205 / 2018
O.S. No. 175 / 2014

1.Sarvepalli Koteswara Rao & another
.... పిటిషనర్లు

Vs

1. Shaik Mahaboob Basha and 12 others
.....రెస్పాండెంట్స్

నోటీసు

Shaik Sardhar Basha (R.3)
S/o Masthan Saheb, R/o, Diguvaveerareddy palli, West Gudur, Gudur Town, Tirupati Dist.
Mohd Ghousunnisa Begum(R.4)
W/o Jakriya, R/o, Thookumanimitta, Nellore town, S.P.S.R. Nellore Dist.
Shaik Jameela Begum (R.5)
W/o Abbas Ali, Mechlins Road, Kotamitta, Nellore town, S.P.S.R.Nellore Dist.
Pattan Roshna @ Bhanu Begum (R.6)
W/o masthanvali, R/o Chimpirinaidukaluva, West Gudur, Gudur town, Tirupati Dist.
Shaik Mabunnisa (R.7), D/o Masthan Saheb, R/o Diguvaveerareddypalli, West Gudur, Gudur Town, Tirupati Dist.
Shaik Chan Basha (R.9), S/o Late Ghouse Basha, R/o Diguvaveerareddypalli, West Gudur, Gudur Town, Tirupati Dist.
Shaik Rabiyabi (R.11)
W/o Late Mahaboob Basha, R/o Thoookinimitta, Nellore City, S.P.S.R Nellore Dist.
Shaik Nazeer Basha (R.12), S/o Mahaboob Basha, R/o Thoookinimitta, Nellore City, S.P.S.R Nellore Dist.
Shaik Moqbul Basha (R.13), S/o Late Mahaboob Basha, R/o Thoookinimitta, Nellore City, S.P.S.R Nellore Dist.

పిటిషనర్లు, రెస్పాండెంట్స్ 11 నుంచి 13 షేక్ మహబూబ్ బాషా వారసులుగా చేర్చమని పిటిషను దాఖలు చేసియున్నందున ఇందు విషయమై మీకు ఆక్షేపనలున్న 2023 సం॥ ఆగష్టు నెల 08 తేదీన 10.30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టువారితో మనవి చేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

ఇట్లు,
చిల్లకూరు రఘునాథరెడ్డి,
Advocate for Petitioner

CHANGE OF NAME

I, SHAIK AABID BASHA (Old Name) Resident of D.No.20-7-468, Meclens Road, Kotamitta, Nellore- 524001,AP. Here by Declare that I have Changed my name as **SHAIK ABID BASHA** (New name) S/o SHAIK SHANAWAZ.

CHANGE OF NAME

I, ROOSDAR IMTIAZ SD (Old Name) Resident of D.No. 20-04-542, Meclence Road, Kotamitta, Nellore -524001, SPSR Nellore Dt, AP. Here by Declare that I have Changed my name as **SYED IMTIYAZ ROZDAR** (New Name) S/o. SYED DAWOOD ALI.

CHANGE OF NAME

I, **MEESALA SHREYA ANJALI,** (Old Name) daughter of **MEESALA VENKATA RAO,** resident of D.No: 7-6-6 B1, Vayunandana Press Street, Kavali Town, SPSR Nellore Dist. A.P. hereby declare that I have Changed my Name as
MEESALA SREYANJALI
(New Name)
hereafter call all purpose in future.